మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## మున్సిపల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో వచ్చే 20 సంవత్సరాల వరకు అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్‌ల అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, విస్తరించే కాలనీలు, గృహాలు, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కాంప్లెక్స్‌లు ఇతర అవసరాల కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ వారి సహకారంతో 2041 సంవత్సరంవరకు పట్టణ జనాభా అవసరములకు జోన్లవిభజనను నిర్దేశిస్తూ పలు కొత్త రహదారులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ముసాయిదా సాదారణ పట్టణ బృహత్ ప్రణాళిక ఆమోదం గురించి పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ హైద్రాబాద్ వారి ద్వారా ప్రభుత్వం వారికి పంపించుటకు పరిపాలనా పరమైన ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15న జాబ్ మేళా

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 15న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. (200) ఉద్యోగాల కొరకు డిసెంబర్ 15న ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు సంగారెడ్డి బైపాస్‌రోడ్డులో గత పాత వెలుగు ఆఫీస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. (50) ఫార్మసిస్ట్, (50) ట్రైనీ ఫార్మసిస్ట్, ఫారస్మసీ అసిస్టెంట్ (50) రిటైల్ ట్రైనింగ్ అసోసియేట్ పోస్టులు గలవని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని, విద్యార్హతలు డి పార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ / పదవ తరగతి / ఇంటర్ / డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులని తెలిపారు. జీతం 12,600-20,000 ఉంటుందని తెలిపారు. రిటైల్ ట్రైనింగ్ అసోసియేట్ ఉద్యోగానికి మాత్రం అభ్యర్థుల వయస్సు 18-26 సంవత్సరాల లోపు ఉండాలని, వేతనం 10,600 ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 15న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



క్వాలిఫై అయిన అభ్యర్థులకు సూచనలు చేస్తున్న ఎస్పీ రమణకుమార్

### 5వ రోజు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం కొనసాగుతున్న దేహదారుఢ్య పోటీ పరీక్షలు మంగళవారంతో 5వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు జిల్లా ఎస్పీయం రమణకుమార్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల నిఘా నీడలో కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో భాగంగా 5వ రోజైన మంగళవారం 1136 మంది పురుష అభ్యర్థులకు గాను 927 మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎస్పీ వెల్లడించారు. పరీక్షలకు హాజరైన 927 మందిలో 325 మంది అభ్యర్థులు ఫైనల్ వ్రాత పరీక్షలకు ఎంపికైనట్లు ఎస్పీ వివరించారు. ఫైనల్ పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై ఎస్పీ రమణకుమార్ పలు సూచనలు చేశారు.

### ఎన్నికలకు ముందే రంగంపేటను మండల కేంద్రంగా ప్రకటిస్తాం : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



ప్రభాకర్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందే రంగంపేటను మండల కేంద్రంగా ప్రకటిస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మూడు రోజులుగా రంగంపేట మండల సాధనకై దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, స్థానిక సర్పంచి బండి సుజాత రమేష్, కిష్టాపూర్ సర్పంచి గోదావరి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎనగండ్ల ఉప సర్పంచి ఉషన్నగల్ల బాబు, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో మైపాల్‌రెడ్డి, టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ మల్లేశంగౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజు, ఎంఎస్ఎఫన మండల అధ్యక్షులు పుర్ర మహేష్, సిహెచ్. ముర్షిత్, సంగాయిపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నరేష్, పియల్ నాగయ్య, సిద్ధిరాములు, రమేష్, దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉండాలి
#### జడ్పీ సిఇవో శైలేష్‌కుమార్



రుద్రారంలో గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈవో శైలేష్‌కుమార్

**మెదక్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరించాలని జడ్పీ సీఈవో శైలేష్ కుమార్ సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో ఆయన పర్యటించి గ్రామస్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిదని,గ్రామంలో పర్యటించి, గ్రామస్తులతో మాట్లాడి సమస్యలపై ఆరాతీశారు. డంపింగ్ యార్డు,వైకుంఠదామం, నర్సరీలను ఆయన పరిశీలించారు. మురికి కాలువలను నిత్యం శుభ్రం చేయించాలని, నీటి నిలువ ఉంచకుండా చూడాలన్నారు. జాతీయ పంచాయతీ పురస్కారాల కోసం జిల్లా వ్యాప్తంగా 27 పంచాయతీ ఎంపీక చేసి ప్రతిపాదనలను పంపినట్లు ఆయన వెల్లడించారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సర్పంచులకు బదులు వారి కుటుంబసభ్యులు విధులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశిలించారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్ రైల్వేస్టేషన్‌లో షూటింగ్ సందడి

**గజ్వేల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో గత రెండు రోజులుగా సినిమా షూటింగ్ సందడి నెలకొంది. నాగచైతన్య హీరోగా నటిస్తున్న కస్టడీ సినిమా షూటింగ్‌ను చిత్ర యూనిట్ సభ్యులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రాత్రి రైలులో ఫైట్ సీన్‌ను చిత్రీకరించారు. షూటింగ్ చేస్తున్న విషయం తెలుసుకున్న పరిసర ప్రాంత ప్రజలు రైల్వే స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చారు.

### గంజాయి చాక్లెట్లు పట్టివేత

**మెదక్ అర్బన్, డిసెంబర్13 ప్రభాతవార్త:** జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారి ఎండి. అబ్దుల్ రజాక్ ఆదేశాల మేరకు మంగళవారం మెదక్ జిల్లా ఐఈ బిఆర్. రామిరెడ్డి, పి అండ్ ఈఐ జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఔరంగబాద్ ఎక్స్‌రోడ్ గేట్ నెంబర్ 3 వద్ద గంజాయి చాక్లెట్స్ హీరో ఫ్యాషన్ ప్రో వాహనం(ఏపీ11ఏహెచ్9491)లో గోవింద్ సింగ్, రవీందర్‌గౌడ్‌లు 70 గంజాయి టాక్లెట్లు తీసుకెళ్తుండగా రైడ్ చేసి పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. మెదక్ పట్టణం ఎక్సైజ్ స్టాఫ్ ఎల్లయ్య, ఈహెచ్‌సీ చంద్రయ్య, రవి, ఈసీ రాజు, ఈసీ నవీన్, ఈసీ నరేష్, ఈసీ యశోద ఈ రైడ్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు.



గంజాయి చాక్లెట్లను తరలిస్తున్న వారిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

# ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం

## మొద్దునిద్రలో అధికారులు... హత్నూరలో యథేచ్ఛగా చేతులు మారిన ప్రభుత్వ భూములు

**హత్నూర డిసెంబరు 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన హత్నూరలో 4927 ఎకరాల వ్యవసాయా భూమీ కాగా సూమారు వెయ్యి ఎకరాలు ప్రభుత్వ భూమీ ఉంది. 8 కుంటలు, 4 చెరువులు ఉన్నాయి. చెరువుల పరిధిలో 800 ఎకరాల ఆయకట్టు ఉంది. హత్నూర రెవెన్యూ గ్రామం పరిధిలో ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వే నెంబర్లలో 115,116,132 నెంబర్లు పెద్దవి. 115 సర్వే నెంబర్‌లో 287 ఎకరాలు కాగా, 116లో 312, 132లో 200 ఎకరాల ప్రభుత్వ భూమీ ఉంది. హత్నూర రెవెన్యూ గ్రామం పరిధిలో వివిధ సర్వేనెంబర్‌లలో మొత్తం 950 ఏకరాల ప్రభుత్వ భూమీ ఉంది. 115 సర్వే నెంబర్‌లోని భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పేదలకు పంపిణీ చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. 116 సర్వేనెంబర్‌లోని 312 ఎకరాలలో 222 అసైన్‌మెంట్ కమిటీ పేదలకు పంపిణీ చేయగా, 90 ఎకరాలు ప్రభుత్వ భూమి మిగిలి ఉందని స్థానికులు తెలిపారు. వీటితో పాటు మరికొన్ని సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయడం జరిగింది. సుమారు వెయ్యి ఎకరాలు ప్రభుత్వ భూమిలో వంద ఎకరాలు మినహా మిగతా భూమీని పేదలకు పంపిణీ చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. అసైన్డ్ అయిన ప్రభుత్వ భూమిలో హత్నూర గ్రామానికి చెందిన లబ్దిదారుల తోపాటు గోవింద్‌రాజ్‌పల్లి, బ్రహ్మణగూడెం గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు అసైన్డ్‌మెంట కమిటీ ద్వారా పంపిణి చేశారు.. 115,116,132 సర్వే నెంబర్‌లలోని అసైన్డ్‌భూమీ అధికశాతం అన్యాక్రాంతమైందనే ఆరోపణలున్నాయి.పై సర్వేనెంబర్లలో అధికశాతం భూములకు సాగునీటి సౌకర్యం లేక పోవడంతో బీడుగామారాయని స్థానికులు తెలిపారు. మరికొందరు వ్యవసాయం సాగుచేయలేక ఇతరులకు విక్రయించినట్లు తెలిపారు. పై రెండు సర్వేనెంబర్లలో కలిపి సూమారు 500 ఎకరాలు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూమీ పంపిణీ చేయగా అందులో వంద నుండి రెండు వందల ఎకారలు అన్యాక్రాంతమైందనే ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు స్థానికంగా బహిరంగ రహస్యమే అయినా సంబంధిత అధికారులెవరూ వాటి గురించి పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ అయిన భూములలో ఎకరానికి రూ. 5 లక్షల నండి రూ. 10 లక్షల వరకు విక్రయించినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఆ ధరలు ఇంకా పెరిగాయని, అనుకూలతను బట్టి ఎకరం రూ. 15 లక్షలవరకు వెచ్చించి కొనుగోలుచేస్తున్నట్లు తెలిసింది. కొనుగోలు చేసినవారిలో స్థానికులతోపాటు స్థానికేతరులు ఉన్నట్లు తెలిసింది. కొనుగోలు చేసినవారు. కొందరు ఆ భూములు అభివృద్ధి చేయగా మరి కొందరు కొనుగోలు చేసిన స్థితిలోనే ఉంచారు.. కొనుగోలు సమయంలో బాండ్ పేపర్‌పై లీజు పద్దతిలో మరికొందరు విక్రమపత్రాలు రాసుకున్నట్లు స్థానికుల ద్వారా తెలిసింది. లబ్దిదారుల సంతకాలు విక్రయ పత్రంపై సంతకాలు తీసుకోవడంతో పాటు వారివద్ద ఉ న్న ఒరిజినల్ పాసుపుస్తకాలు తీసుకున్నట్లు తెలిసింది. ఇలా చేతులు మారినా, అసైన్డ్ భూమీ ఇతరుల కబ్జాలో ఉంది. వారిలో కొందరు సాగుచేస్తు_ండగా, మరికొందరు అందులోని ఖనిజ వనరులను అమ్ముకుంటున్నాట్లు ఆరోపణలున్నాయి. క్రయ విక్రయాలు జరిగిన భూములలో కబ్జాదారులు పాగవేసినట్లు స్థానికలు తెలిపారు. అసైన్డ్ భూములు లబ్దిదారులు తమకు భూమి అవసరం లేనిపక్షంలో, ప్రభుత్వానికి వదులుకుంటున్నట్లు రాజీనామ పత్రాన్ని లబ్దిదారుడు రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఆ దరఖాస్తును ఆమోదించిన అధికారులు భూములను సా ్వధీనం చేసుకుంటారు. అనంతరం అసైన్‌మెంట్ కమిటీ ఆమోదంతో భూమిలేని పేదలకు కేటాయిస్తారు. కాని ప్రస్తుతం లబ్దిదారులు కొందరు వారికి కేటాయించిన భూములు నామమాత్రపు ధరలకు విక్రయాలు చేసి భూములను వదిలించుకుంటున్నట్లు తెలిసింది.అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన కొందరు రెవెన్యూ రికార్డులలో అక్రమ పద్దతులలో తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిసింది. అధికారులు లోతైన విచారణ జరిపితే పూర్తి వివరాలు వెలుగుచూస్తాయని స్థానికులు కోరుతున్నారు. హత్నూర మండలంలోని హత్నూర, గోవింద్‌రాజ్‌పల్లి, పన్యాల, కొన్యాల, చీక్‌మద్దూర్, నాగుల్‌దేవులపల్లి, సిరిపురం, లింగాపూర్, సికింద్లాపూర్ రెవెన్యూ గ్రామాలు నాన్ హెచ్‌ఎండిఎ పరిధిలో ఉండగా, మిగితా గ్రామాలు హెచ్‌ఎండిఓ పరిధిలో ఉన్నాయి. హెచ్‌ఎండిఓ పరిధిలోని గ్రామాలలో అసైన్డ్‌మెంట్ కమీటిల ద్వారా పేదలకు భూములు కెటాయించే అవకాశాలులేవని సంబంధిత అధికారులు తెలిపారు. నాన్ హెచ్‌ఎండిఎగ్రామాలలో మాత్రం అసైన్‌మెంట్ కమిటీల ద్వారా పేదలకు భూముల కేటాయించవచ్చునని సంబంధిత అధికారులు తెలిపారు. అర్హులైన పేదలకు వ్యవసాయా భూములు కేటాయించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచడానికి ప్రభుత్వం, ఉన్నత లక్ష్యంతో చేపట్టిన ప్రభుత్వ భూ పంపిణీ, కొందరు అవినీతి కారణంగా పక్కదారి పట్టిందనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం పూర్తి విచారణచేసి పక్కదారి పట్టిన భూములను స్వాధీనం చేసుకుని, అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



హత్నూరలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమీ




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిత తదితరులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలి
### నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత

**నర్సాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని మున్సిఫ్ కోర్టు పరిధిలో ఉన్న వివిధ మండలాలకు చెందిన ఎంపిడిఓలు, ఏపిఎంలకు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లకు ఇతర మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ దృష్టికి వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. టాన్స్‌జెండర్స్ వివక్షకు గురవుతున్నారని, న్యాయం చేయాలని కోర్టుకు మొరపెట్టుకున్నారని తెలిపారు. అంతేగాక చిన్నచిన్న తగాదాలకు సైతం పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగడంలేదని కోర్టు దృష్టికి వచ్చిందన్నారు. పోలీసు అధికారులు విషయాలను పరిశీలించి వారికి తగు న్యాయం చేసి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపిడిఓ మార్టిన్ లూథర్, న్యాయవాది స్వరూపరాణి, ఎంపిడిఓలు, ఐకెపి అధికారులు, ఏపిడి, ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

**కొల్చారం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి లక్ష్యమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్చారం మండలంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సుడి గాలి పర్యటన చేసి పలుగ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలో రూ. 5 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, మరుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని కొల్చారం, వరిగుంతం, చిన్నఘనపూర్, సంగాయిపేట, ఏనగండ్ల, మాందాపూర్, కోనాపూర్, తుక్కాపూర్, తుక్యా తండా గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న మరుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే ఎనగండ్ల గ్రామంలో ముదిరాజ్ భవనాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలువాలు, పూలమాలలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల సంతోష్, మెదక్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు సావిత్రి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, సర్పంచులు మాధవి శ్రీశైలం, వీరారెడ్డి, మానస శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను నాయక్, ఉమా శ్రీకాంత్, ఉమా రాజాగౌడ్, ఇందిరా ప్రియదర్శిని, విష్ణువర్ధన్‌రెడ్డి, కన్నారం రమేష్, గడ్డమీది నాగరాణి నర్సింలు, నెల్లి కిష్టయ్య, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ సిద్ధిరాములు, బాగారెడ్డి, నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఆర్ఐ శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కారోబార్ వడ్ల ప్రభాకర్, తుక్కాపూర్ ఆంజనేయులు, శివ్వప్పగారి శ్రీశైలం, దేవన్నగారి శేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



నూతన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

# నత్తనడకన సాగుతున్న 'మన ఊరు మన బడి' పనులు

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అసహనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో 'మన ఊరు మనబడి'పనులు నత్తనడకన సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన హుస్నాబాద్ నియోజవర్గ, బెజ్జంకి మండలంలో మన ఊరు మన బడి కింద కేటాయించిన పాఠశాలల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసి చైర్మన్లు, ఎ ంఈవోలు, ఎంపిడిఓ, ఎపిఓ, ఇంజనీంగ్ అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నిర్మాణఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బెజ్జంకి మండలంలో మన ఊరు మన బడి పథకం పనులు వేగం పెంచాల్సి ఉందన్నారు. ఎన్‌అర్‌ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ పూర్తి చేసిన తర్వాత మిగతా ప్రహరీగోడ, అదనపు తరగతి గదులు పూర్తి చేయాలన్నారు. ఎంపిడిఓ, ఎపిఓలు రోజు వారిగా పాఠశాలల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను పర్యవేక్షణ చేసి పూర్తి చేపించాలన్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులకు విధిగా ఎప్టిఓ జనరేట్ చేయాలన్నారు. ఎంఈవోలు,ఎంపిడిఓలు, ఎఈలు సమన్వయంతో పని చేసి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, అర్‌అండ్‌బి ఈఈ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**ప్రభుత్వ అసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అవరణలో నిర్మిస్తున్న ప్రభుత్వ అసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అసుపత్రి అనేది చాలా పెద్ద ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోనిఇ నిర్మాణం చేపట్టాలన్నారు.

పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువు లో నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కేంద్రీయా ఔషద గిడ్డంగి, 50 పడకల ప్రభుత్వ అసుపత్రి భవనాల కాంట్రాక్ట్ అగ్రిమెంట్ పనులు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కాలేజ్ డైరెక్టర్ విమలా తామస్, డిఎంఈ రమేష్‌రెడ్డి, మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు, డీఈ విశ్వప్రసాద్, ఈఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కాశిరెడ్డిపల్లిలో ఆధారాలు సేకరిస్తున్న అటవీ శాఖ అధికారులు

## కాశిరెడ్డిపల్లి వ్యవసాయ పొలాల్లో పులి సంచారం
### -భయాందోళనకు గురవుతున్న రైతులు
### -సంఘటనా స్థలాన్ని సందర్శించిన అటవీ శాఖ అధికారులు

**మర్కుక్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో రైతులు తమ పొలాల వద్ద పనులు చేస్తుండగా అటువైపుగా పులి కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురై పొలాల నుండి పరుగులు పెట్టుకుంటూ గ్రామానికి చేరుకోగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కర్రలతో అక్కడికి చేరుకొని పరిశీలించగా పులి కనిపించ లేదు. ఈ విషయమై సర్పంచ్ స్వరూపమల్లేశం ఎస్ఐ హరీష్‌కు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కొన్ని గంటల సమయంలోనే వారు సంఘటనా స్థలానికి చేరుకొని పులి సంచరిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. పులి పాద ముద్రలు, గుహలో ఉన్న వెంట్రుకలు అటవీ శాఖ అధికారి శౌకావత్‌హుస్సేన్, బీట్ ఆఫీసర్ జ్యోతిలు కలిసి ఆధారాలు సేకరించారు. పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

**పులా... హైనానా... చిరుత పులా...**

కాశిరెడ్డిపల్లిలో రైతుల పొలాల వద్ద పులి సంచరిస్తుందన్న విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వాటి నమూనాలను సేకరించి మంగళవారం వాటిని గజ్వేల్ రేంజ్ కార్యాలయానికి పంపించారు. ల్యాబ్ ద్వారా పులా, హైనానా, చిరుత పులా గుర్తిస్తామని అటవీ అధికారులు చెప్తున్నారు. ఈ ప్రాంతంలో హైనానే తిరుగుతుందని, రైతులు, ప్రజలు పొలాలకు వెళ్ళే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కనబడుటలేదని ఫిర్యాదు




ఎంపి కనబడుటలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

**నర్సాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సంవత్సరం కాలంగా కనిపించడం లేదని, ఎవరూ ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని పేర్కొంటూ మంగళవారం బిజెపి నాయకులు నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ షేక్ లాల్‌మధార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వెంటనే కేసు నమోదు చేసి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆచూకి కనుగొనాలని వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, కౌన్సిలర్ లు గోడ రాజేందర్, ఎరుకలి యాదగిరి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్‌గుప్త, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నాయకులు గుండం శంకర్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం
### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ప్రొసిడింగ్‌కాపీ అందజేస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** అన్ని వర్గాల సంక్షేమం కోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో వివిధ కుల సంఘాల కమ్యూనిటీహాల్‌ల కొరకు ప్రొసిడింగ్స్ పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలకు సిఎం కెసిఆర్ సారధ్యంలోనే నూతన కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ఎనిమిది కుల సంఘాల ప్రతినిధులకు ప్రొసిడింగ్స్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, ఆర్టీఓ విజయేందర్‌రెడ్డి, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, రాష్ట్ర నాయకులు పండరి రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, గుంటుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి
### సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్

**సదాశివపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 23 శుక్రవారం సమాఖ్య ద్వారా నిర్వహించబడే రైతు దినోత్సవం కార్యక్రమాన్ని బసవ సేవ సదాన్ ఫంక్షన్ హల్‌లో జరిగే కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దరణి సమస్యలు తిర్చి రైతులను ఆదుకోవాలన్నారు. పత్తి పంటకు దళారులు చాలా రైతులకు మోసగించి తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులకు నష్టపరుస్తున్నారన్నారు. కాబట్టి రైతులు గమనించి రైతులు మోసపోవద్దని కోరారు. ఈ సమావేశంలో రైతు నాయకులు సంగిశెట్టి, శశిధర్, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, ఈశ్వరయ్య, సంగయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పృథ్వీరాజ్

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



టూల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 13 ప్రభాతవార్త: అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకు వెళుతున్నామని ఇందుకు ప్రజలు సహకారం అవసరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. మంగళ వారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీలో ఏడున్నర లక్షలు వ్యయంతో ఏర్పాటు చేసిన టూల్ రూమ్‌ను స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు సిసి రోడ్డు నిర్మాణం పార్కు అభివృద్ధి తదితర సమస్యలను మైనంపల్లి దృష్టికి కాలనీ వాసులు తీసుకుని వెళ్ళారు. సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇ కార్తీక్ ఎఇ అరుణ్ టిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్ శ్యాంసుందర్ సంతోష్ ప్రభాకర్ లక్ష్మీ ఉదయ అమృత రమాదేవి సంధ్య పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై శిక్షణ



శిక్షణా కార్యక్రమంలో డాక్టర్లు మదుసూధన్, రాజ్యలక్ష్మి

నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోలల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని ముత్యాలబాగ్ బస్తీ దవాఖానాలో సుఖవ్యాధులు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ అనే అంశాలపై పిహెచ్‌సి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ టెక్నికల్ ఆఫీసర్ డా. మదుసూధన్, గగన్‌మహల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. రాజ్యలక్ష్మి, బస్తీ దవాఖాన ఎ.ఎన్.ఎం.ఎస్, స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 16న అన్నా నగర్‌లో పడిపూజ : ముప్పిడిగోపాల్



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసానికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న టిడిపి నేత ముప్పిడిగోపాల్, అయ్యప్ప స్వాములు

కంటోన్మెంట్, డిసెంబర్ 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డు అన్నా నగర్ చౌరస్తాలో టిడిపి నేత ముప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహ పడిపూజ జరగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ప్రతినిధులు మద్దెల యాదగిరి, వెంకటేశ్ యాదవ్, గౌడ్, బాల్‌రాజ్ యాదవ్, సాయి, వేణుగోపాల్, దొబ్బశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికరంగ సమస్యల పరిష్కారానికి చర్యలు : మంత్రి కెటిఆర్



మంత్రి కెటిఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ రాష్ట్రనేత శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్ర పుర పాలక, ఐటి శాఖమంత్రి కెటిఆర్‌ను రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పారిశ్రామికరంగానికి సంబంధించిన సమస్యల గురించి మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి కెటిఆర్ ఐటి శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్‌కు వివరించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమస్యను సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నందుకు మంత్రికి విఎస్ఆర్ ధన్యవాదాలు తెలిపారు.



నెక్లెస్ రోడ్డులో ఈనెల 18న జరుగనున్న 10కె రన్ లోగో టీషర్టును ఆవిష్కరిస్తున్న హైదరాబాద్ 10కె రన్ చైర్‌పర్సన్ శ్యాంగోపాల్‌రెడ్డి తదితరులు

## బిసి కులాల ఫెడరేషన్లకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు ధర్నా చేస్తున్న బి.సి. ఫెడరేషన్ నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త : బి.సిలను విస్మరిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, బడ్జెట్‌లో బి.సిలకు అన్యాయం జరగుతున్నా బి.సి మంత్రులు మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందని తెలంగాణ బి.సి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.సి కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కెటాయించడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్రంలోని బి.సి కులాల ఫెడరేషన్‌లకు రానున్న బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కెటాయించాలని కోరుతూ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లపు దుర్గారావు మాట్లాడారు. బి.సి కులాల ఫెడరేషన్లు, సహకార సంఘాలకు సబ్సిడి సహాయం కొరకు ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నేటికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ధర్నాలో గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయకులు రాణా నగేష్‌సింగ్, ఎస్.కె.భాషా, ఠాగూర్ అజయ్‌సింగ్, ప్రకాష్, రాజాసింగ్, దేవరాజు, సురేష్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## త్వరలో క్రిస్మస్ కిట్స్ పంపిణీ

**ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి**

ఖైరతాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త: ఇక పది రోజుల్లో క్రిస్మస్ పండుగ ఉన్నందున క్రిస్మస్ పేద కుటుంబాల వారికి గతంలో మాదిరిగా స్థానిక ప్రజా ప్రతినిధులైన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు వేర్వేరుగా క్రిస్మస్ కిట్స్ ను పంపిణి చేయనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం, అధికారులు కిట్స్ పంపిణీ కోసం అన్ని విధాలుగా సన్నద్ధం అయినట్లు వారి అనుయాయులు చెబుతున్నారు. డివిజన్‌ల వారీగా నియోజకవర్గం వారీగా అక్కడక్కడ ఉన్నటువంటి క్రిస్మస్ కుటుంబాలకు గతంలో మాదిరిగా యధావిధిగా కిట్స్ పంపిణీ చేయనున్నారు. బస్తీల, కాలనీలలో ఉన్న కుటుంబాలకు అందించేందుకు ఇటు దానం నాగేందర్, అటు పి.విజయారెడ్డిలు వేర్వేరుగా అందించేందుకు అన్ని విధాలుగా రంగం సిద్ధం చేసుకున్నట్లు ఆయా పార్టీలకు చెందిన పలువురు పేర్కొంటున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంతరాలు ఎదురవ్వకుండా బస్తీల, కాలనీలలో ఉన్న వారికి ఇప్పటికే లిస్టులు ప్రిపేర్ చేసినట్లు వారంటున్నారు. అవసరమైతే స్థానికంగా ఉన్న చర్చీల ఫాదర్స్‌కు అడిగి తెలుసుకోనున్నారు.

## జిహెచ్ఎంసి, వాటర్‌వర్క్స్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే ముఠాగోపాల్



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి, వాటర్‌వర్క్స్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి లోని అరోరా డిగ్రీ కళాశాల ఆనుకుని ఉన్న వీధిలో డ్రైనేజీ పొంగిపొర్లుతుండడం తో స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్ వాటర్‌బోర్డు డీజీఎం దిలీప్‌కుమార్, మేనేజర్ జీవన్ జ్యోతి, జిహెచ్ఎంసి ఏఈ మురళీలతో కలిసి ఆ ప్రాంతాలలో పర్యటించారు. నిత్యం డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఇబ్బం దులు పడుతున్నారని, వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, నేతలు ఆర్.మోజెస్, ఆర్.జయదేవ్, శ్యామ్‌యాదవ్, కూరగాయల శ్రీను, ఎం.వి.జనార్దన్, టెంపుల్ జనార్దన్, ఆర్.సంతోష్, జైయువసేన అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## నేడు బండ్లగూడలో అయ్యప్ప మహా పడిపూజ

**బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**

నార్సింగి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని వెంకటేశ్వర కాలనీలో నేడు అయ్యప్ప స్వామి మహ పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గణపతి రావు గురుస్వామి, వర ప్రసాద్ గురుస్వామి, భవాని శంకర్ గురుస్వాముల కరకమలములపై ఈ పూజ శాస్త్రోక్తంగా సాగుతుందని, అలాగే జై హనుమాన్ భక్త సమాజ్‌కు చెందిన సి.బాబు గురుస్వామిచేత భజన కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ వేడుకల్లో ఎంపి రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ మహ పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనాలని మేయర్ మహేందర్‌గౌడ్ కోరారు.

## వృద్ధురాలుకి కొత్త పెన్షకార్డును అందజేసిన కార్పొరేటర్



న్యూరామారావునగర్ ఓ వృద్ధురాలుకి కొత్త పెన్షకార్డును అందజేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. డివిజన్ పరిధిలోని గణేష్ నగర్, న్యూరామారావున గర్, హరినగర్, ఆర్‌కేనగర్‌లో ఇంటింటికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన కొత్త పెన్షన్ కార్డులను అర్హులైన వారికి ఇంటింటికి వెళ్లి కార్పొరేటర్ అందజేశారు. డివిజన్ పరిధిలోని వికలాంగులకు వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అందజేయటం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా అందేవిధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని అన్నారు.

## పక్షవాతం అరికట్టేందుకు అత్యాధునిక పరికరం

**15న ఆవిష్కరించనున్న గవర్నర్ తమిళసై**

హైదరాబాద్, డిసెంబర్ 13,ప్రభాతవార్త: ఐఎస్‌బి పూర్వ విద్యార్థులు స్థాపించిన ఎస్3వి కాస్కులర్ టెక్నాలజీ పక్షవాతాన్ని తిప్పికొట్టడానికి ఉపయోగపడే కొత్త న్యూరో మెడికల్ పరికరాలను (డివైజ్)ను ప్రవేశపెట్టనుంది. దీనిని ఈనెల 15న గవర్నర్ తమిళసై చేతుల మీదుగా ఆవిష్కరించన్నుట్లు ఎస్3వి మెడికల్ డివైజ్ విభాగం వ్యవస్థాపకులు ఎన్.జి.బదారీ నారాయణ్, బిడిఎల్ మాజీ సిఎండీ ఎంవి.గౌతమ్‌లు తెలిపారు. ఈమేరకు మంగళవారం టూరిజంప్లాజాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందు ముఖ్యంగా న్యూరో క్లాట్ రిట్రీవర్, న్యూరో ఆస్పిరేషన్ కాథెటర్, న్యూరో మైక్రోకాథెటర్ ఉన్నాయన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 20లక్షల బ్రెయిన్‌స్ట్రోక్‌లు జరుగుతుండగా కేవలం 1500వాత్రమే ఇంటర్వేన్షనల్ విధానాలకు వెళ్తున్నాయన్నారు. హైఎండ్ స్ట్రోక్ ట్రీట్‌మెంట్ టెక్నాలజీని సామాన్యులకు అందించడానికి ఈడివైజ్‌ను తెస్తున్నట్లు పేర్కొన్నారు. 15న జరిగే కార్యక్రమానికి గవర్నర్‌తోపాటు న్యూఢిల్లీలోని ఎయిమ్స్ కార్డియోథాసిక్ సైన్సెస్ ఛీఫ్ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ, సిసిఎంఆర్ మాజీ జనరల్ డాక్టర్ మాథ్యూ చెరియన్‌లు హాజరవుతారన్నారు.

## చిత్తారమ్మనగర్‌లో అక్రమ షెడ్డును తొలగించండి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త : చిత్తారమ్మ నగర్‌లో వెలిసిన అక్రమ షెడ్డును తొలగించాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్‌రెడ్డి మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమీషనర్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్, చిత్తారమ్మ నగర్‌లో ఇటీవల వెలసిన అక్రమ నిర్మాణం షెడ్డుపై స్థానికులు జెడ్‌సి, డిసికి నేరుగా కలిసి లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై గత నెల 24వ తేదీన దర్యాప్తు చేసి ఇది అక్రమ నిర్మాణమని 28వ తేదీన మొదటి షోకాజ్ నోటీసు తరువాత ఈ నెల 5వ తేదీన 2వ స్పీకింగ్ నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. పై ఫిర్యదు చేసిన వారిపై స్థానిక ఎమ్మెల్యే భౌతిక దాడులకు పాల్పడండి అని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అక్రమ షెడ్డును తొలగించకపోవడంతో తిరిగి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి జెసి, డిసిలను కలిసి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, ముక్తర్, అహ్మద్, గౌస్, వివేక్ పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి**



పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : డివిజన్ పరిధిలోని ప్రతీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ, దశలవారిగా మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టి మహాత్మా గాంధీ పార్కులో పవరబోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంతకుముందు ఉన్న పాత బోరు పాడైపోవడం జరిగిందని, ఈవిషయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన మంత్రి వెంటనే పార్కులో పవర్ బోర్‌ను వేయాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, శివముదిరాజ్, జి.రాజు, ప్రకాష్‌రెడ్డి, మన్సూర్, పురుషోత్తం, పార్కు సూపర్వైజర్ సాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను విభజన చేయాలి

**సిఎస్ సోమేష్‌కుమార్‌కు తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ వినతి**



సిఎస్‌కు వినతిపత్రం ఇస్తున్న బాలకృష్ణ, జీ.టీ జీవన్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆధీనంలో ఉన్నటు వంటి, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల విభజనను సత్వరమే పూర్తిచేసి తెలంగాణకు న్యాయం చేయాలని, దానికి ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ సోమేష్‌కుమార్‌ను తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. ఈమేరకు మంగళవారం యూనియన్ చైర్మన్ బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ జీ.టీ. జీవన్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం సిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేయడానికి సుముఖత చూపిస్తున్న ఆంధ్రాప్రాంత ఉద్యోగులకు ఇక్కడి ప్రభుత్వరంగ సంస్థల్లో అవకాశం కల్పించవద్దని కల్పిస్తే తెలంగాణ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. అలాగే ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎస్‌తో కలిసి చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గోపి కృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ గవ్వ రవీందర్, టూరిజంశాఖ ప్రతినిధులు నర్సింహ్మారావు, వెంకటేశ్వర్‌రావు,రవి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పండుగలు సంతోషంగా జరుపుకోవాలి : మంత్రి తలసాని



లీజ్ స్థలాలకు ఓనర్‌షిప్ హక్కు కల్పించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు విజ్ఞప్తి చేస్తున్న న్యూ క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 13 ప్రభాతవార్త: ప్రజలు పండగలను సంతోషంగా జరుపుకోవాలనే ప్రభుత్వ ఉద్దేశ్యమని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనవాస్ యాదవ్‌తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన ఆయా చర్చిల ప్రతినిధులతో సమావేశమై క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ప్యాకెట్లు అందజేయడంతో పాటు విందు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణ గౌడ్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అకుల హరిక్రిష్ణ, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

**లీజ్ స్థలాలకు యాజమాన్యపు హక్కు కల్పించాలి : నోముల ప్రకాశ్**

**కంటోన్మెంట్..** సికింద్రాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న 760 లీజ్ స్థలాలకు యాజమాన్యపు హక్కు కల్పించాలని సికింద్రాబాద్ మారేడ్‌పల్లి న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్‌రావ్ మంగళవారం రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లి, అర్.పి.రోడ్డు,మోండా మార్కెట్,న్యూ బోయగూడ,జీరా పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన దాదాపు 760 లీజ్ స్థలాలు ఉన్నాయని, వాటికి దాదాపు 60 సంవత్సరాల నుంచి లీజ్ ధారులు క్రమం తప్పకుండా ప్రభుత్వానికి డబ్బులు చెల్లిస్తున్నారు. అయితే లీజ్ దారులకు యాజమాన్యపు హక్కు కల్పించడం లేదని న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్ మంత్రి దృష్టికి తెచ్చారు. మారేడపల్లిలోని న్యూ క్లబ్ 2 ఎకరాల స్థలంలో కొనసాగుతున్న క్లబ్ 1944లో లీజ్‌కు తీసుకోవడం జరిగిందన్నారు. దీనిపై 1997లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యాజమాన్యపు హక్కులు కల్పించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సీసీ.ఎల్.ఏకు పంపినట్లు ఆయన తెలిపారు. కానీ ఇంత లీజ్ స్థలాలకు ఓనర్ షిప్ హక్కు దక్కిండం లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కొనసాగుతున్న లీజ్ స్థలాలకు యాజమాన్యపు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

**ఈ నెల 19న లీజ్ స్థలాలపై సమావేశం..** ఈ నెల 19వ తేదీన వెస్ట్ మారేడపల్లిలోని న్యూ క్లబ్‌లో లీజ్ స్థలాలపై సమావేశాన్ని నిర్వహిస్తున్నామని నోముల ప్రకాశ్ తెలిపారు. ఈ సమావేశానికి 500 మంది లీజ్ ధారులు పాల్గొంటారన్నారు. తమ అభిప్రాయాలను రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొంటారన్నారు.

## టోర్నమెంట్లు విద్యార్థుల ప్రతిభను పెంచుతాయి : మురళీకృష్ణంరాజు

**36 పసిడి, 4 రజత, 1కాంస్య పతకాలు కైవసం**





చిలుకలూరి పేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విజేతలను అభినందిస్తున్న కుంగ్‌పూ కరాటే అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ మురళీకృష్ణంరాజు

నార్సింగి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : టోర్నమెంట్లు విద్యార్థుల ప్రతిభను పెంచుతాయని కుంగ్‌ఫూ కరాటే అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ మురళీ కృష్ణంరాజు పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని మైదానంలో విజేతలందరికి సర్టిఫికెట్లు, మెడల్లు, కప్‌లు అందజేసి అభినందించారు. గత ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలుకలూరి పేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని ఏకంగా 36.పసిడి, 4.రజత, 1.కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆత్మరక్షణ విద్య అయిన కరాటే నేర్చుకోవడం చాలా అవసరం అని తెలిపారు. ముఖ్యంగా బాలికలు, యువతులు ఈ విద్యను నేర్చుకుంటే అనుకోని ఆపదలు సంభవించినప్పుడు మన కాళ్లు, చేతులనే ఆయుధాలుగా మార్చుకొని శత్రువులను మట్టి కరిపించవచ్చని పేర్కొన్నారు. నిత్యం కరాటే సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అలాగే చిలుకలూరి పేట వేదికపై ప్రేమ్‌చంద్, బిషికలకు 'బ్లాక్ బెల్టు'లను అందజేసి అభినందించారు. బ్లాక్ బెల్టులు అందుకున్న ఇద్దరు విద్యార్థులు మాట్లాడుతూ గత నాలుగేళ్లగా శ్రద్ధగా సాధన చేసి ఈ స్థాయికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఔషదాలు, సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆక్యుపంక్చర్ వైద్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: ఔషదాలు, సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆక్యుపంక్చర్ వైద్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన 'ఆక్యుపంక్చర్ హీలింగ్' కేంద్రాన్ని కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఈ ఆక్యుపంక్చర్ కేంద్రంలో ఎంతో అనుభవజ్ఞులైన హీలర్ కాపర్తి జనార్దన్ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఫీజులో అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యం కోసం కృషి చేయాలని కోరారు. సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఏర్పాటైన ఈ కేంద్రం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కేంద్రం కమిటటీ సభ్యులు జి.బుచ్చిరెడ్డి కోరారు. ఈ కేంద్రం వారంలో సోమవారం మినహా అన్ని రోజులు పనిచేస్తుందని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు దేవరకొండ కాళిదాస్, తెలంగాణసాహితి కార్యదర్శి ఆనందాచారి(జర్నలిస్ట్ తాతా శ్రీనివాస్), టి.బ్రహ్మచారి, హెచ్ఆర్.నారాయణరావు, హీలర్స్ సుమలత పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, డిసెంబర్13 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండీఏ, మున్సిపల్ శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొంపల్లి నుంచి దూలపల్లి మీదుగా బహదూర్‌పల్లి వరకు చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అదే విధంగా ఈ రోడ్డు వెడల్పు పనుల్లో ఇండ్లు కోల్పోతున్న బాధితుల నివేధికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆ నివేధిక ఆధారంగా బాధితులకు టీడీఆర్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్,కమిషనర్ శ్రీహరి,హెచ్ఎండీఏ సిపిఓ రవీందర్‌రెడ్డి,ఈఈ రమేష్‌బాబు,వైస్ చైర్మన్ గంగయ్యానాయక్,పాక్స్ డైరెక్టర్ బూర్గుబావి సత్యనారాయణ,కౌన్సిలర్ కిరణ్‌కుమార్, కో-ఆప్షన్ మెంబర్ వెంకటేష్ దేవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన ఘంటసాల శతాబ్ది ఉత్సవాలు

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: కలవెండి ఫౌండేషన్, బే ఏరియా తెలుగు అసోసియేషన్(బాటా) సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఘంటసాల సినీ గాన విభావరి అందరిని మంత్రముగ్దులను చేసింది. అంతకముందు అమరగాయకులు ఘంటసాలకు ఘనంగా నివాళులు అర్పించారు.

## నిజాంపేట్ కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించిన మేయర్



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్,డిసెంబర్13 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కార్పొరేషన్ కార్యాల యంలో మంగళవారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు వెడల్పు, నూతన రోడ్లు, రోడ్డు ప్యాచ్‌వర్క్, డ్రైనేజీ పనులపై అధికారులు, కార్పొరేటర్లతో సుధీర్ఘంగా చర్చించారు. అదే విధంగా కాలనీలు,బస్తీలలో నెలకొన్న ప్రధాన సమస్య లు,పరిష్కారాలు,పట్టణ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు,ఎస్ఈ, ఏఈ, డీఈలు, ఇంజనీరింగ్,శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఎలక్ట్రికల్, వాటర్‌వర్క్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మానవాళికి ప్రేమను పంచేది యేసుక్రీస్తు

కంటోన్మెంట్, డిసెంబర్ 13 ప్రభాతవార్త: మానవాళి పట్ల ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రేమను పంచేది యేసుక్రీస్తు అని,కులం,మతం ప్రాంతీయ విబేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి సేవ చేయడమే తన ధ్యేయమని వైఎంసీఏ గ్రేటర్ అధ్యక్షుడు జయాకర్ దానియల్, యూనైటెడ్‌పీపుల్ స్‌ఫెల్లో షిప్ వ్యవస్థాపకురాలు సిస్టర్ జయ్ చర్యన్‌లు తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ వైఎంసీఏ ఆడిటోరియంలో యూనైటెడ్‌పీపుల్ ఫెల్లో షిప్, వైఎంసీఏ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల ను పురస్కరించుకొని ట్రాన్స్‌జెండర్స్, సెక్స్‌వర్కర్స్‌కుటుంబాలకు చీరలు, గిఫ్ట్ ప్యాకె ట్లను, కానుకలను ఉచితంగా అందజేశారు. సిస్టర్ అంజలీ, జాకబ్,చిన్నప్ప,శామ్యూల్, లెనార్డ్ మైరన్, జేమ్స్, కెన్నత్, కళ్యాణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కీర్తనకిషన్

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎంపిపి

**కొమురవెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఈనెల 18న జరిగే మల్లన్న స్వామి వారి కళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో తరలివస్తారని..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఎంపిపి తలారీ కీర్తనకిషన్ సూచించారు. 18న జరిగే కళ్యాణోత్సవం సందర్భంగా మంగళవారం పంచాయతీరాజ్ కార్యదర్శులు, అర్‌డబ్ల్యుఎస్ ఎఈ, వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. శానిటేషన్ పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కళ్యాణంతో పాటు మల్లన్న జాతర ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరం కలిసి కట్టుగా పని చేద్దామన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అత్యవసరమైతే తప్ప సెలవు పెట్టొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గారెడ్డి, ఎంపిడిఓ అనురాధ, ఎంపిఓ మంజుల, సర్పంచ్ స్వామి, రమణారెడ్డి, సూపరింటెండెంట్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సేవలు మరువలేనివి

**-టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** వైద్య సేవల్లో ఏఎన్ఎంలది కీలకపాత్ర అని, వారి కృషి వెలకట్టలేనిదని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షురాలు గాండ్ల అనురాధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలం దిస్తున్న ఏఎన్ఎంలకు ఆరోగ్య కార్డుల రూపకల్పన ప్రక్రియలో అదనపు పని భారాన్ని మోపడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే వీహెచ్ఆర్, ఐహెచ్ఐసీ, ఈ సంజీవిని, ఆయుష్మాన్ భారత్, కేసీఆర్ కిట్, ఎన్సీడీ, కంటి వెలుగు వంటి అనేక ఆన్‌లైన్ అప్లోడింగ్ విధానాలతో ముడిపడి ఉన్నారాన్నరు. ఆఫ్‌లైన్ ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతూ వ్యాధులు ప్రబలకుండా నియంత్రించడానికి కృషిచేస్తున్న ఏఎన్ఎంల విషయంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించే విధంగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి హరీష్‌రావును కోరతామని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. మంజుల, దోమ, రూపా, దేవమ్మ, నాగమణి, సరిత, రాజ్యలక్ష్మి ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**టి బేస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌నాయక్**



రాంచందర్‌నాయక్ సన్మానిస్తున్న గిరిజన ఉద్యోగులు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ నూతన అధ్యక్షులు రాంచందర్ నాయక్ పేర్కొన్నారు.మంగళవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ టిబేస్ సంఘ్‌ను బలోపేతం చేస్తానన్నారు. టిబేస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షుడు పిపి రాథోడ్‌కు, రాష్ట్ర కార్యదర్శి తులసీదాస్ రాథోడ్, గిరిజన ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా టిబేస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పలువును గిరిజన ఉద్యోగులు రాంచందర్ ను శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ప్రాంతంలోని గిరిజన ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ సర్పంచ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



ప్రమాదం నుండి బయటపడిన సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా

**నర్సాపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్‌కు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ మాట్లాడుతూ గ్రామంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించి తిరిగి రాత్రి కారులో హైదరాబాద్‌కు వెళుతున్నామన్నారు. ఈ క్రమంలో కొండాపూర్ వద్దకు రాగానే అడవి పందుల గుంపు కారును ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో కారు పలుమార్లు గుండ్రంగా తిరిగిందని చెప్పారు. అయితే కారులో ఉన్న తమకు చిన్నచిన్న దెబ్బలు తగలాయి తప్ప పెద్ద ప్రమాదం జరుగలేదని చెప్పారు. కాగా కారు ధ్వంసం అయిందని తెలిపారు. డ్రైవర్ చాకచక్యంతో కారును బోల్తా పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారని లేని పక్షంలో పెద్ద ప్రమాదం జరిగేదని వారు వివరించారు. పందుల గుంపు వెళ్లగానే కారు దిగి బతికి బయట పడ్డామని వారు ఊపిరి పీల్చుకున్నారు.

## కల్లు గీత కార్మిక సంఘంలో ఇద్దరికి అవకాశం

**హుస్నాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త :** మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో సంఘం బాధ్యతలను నిర్వర్తించుటకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, అక్కన్నపేట మండలానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్‌కు అవకాశం కల్పించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వివి రమణ ప్రకటించారు. వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



పచ్చిమట్ల రవిందర్‌గౌడ్‌కు జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# హుస్నాబాద్‌లో కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యం

**కోహెడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాబోయేరోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, అసె ంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కన్వీనర్ జనగామ వేణు గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంటేశం పిలుపునిచ్చారు. కోహెడలో మంగళవారం మండల పార్టీ కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించి మండల కార్యవర్గం తీర్మానించింది. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి చక్కటి స్పందన వస్తుందన్నారు. కరీంనగర్‌లో ఈనెల 15న నిర్వహించే



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ముగింపు సమావేశానికి మండల నుంచి కార్యకర్తలు,ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మండల సమావేశానికి విచ్చేసిన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, ద్యాగటి సురేందర్, నర్సయ్యగౌడ్, రమేష్, శ్రీనివాస్, జగన్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, రజినికర్‌రెడ్డి, తిరుపతి, చెన్నారెడ్డి, గిరిధర్, సత్యనారాయణరెడ్డి, శేఖర్, దామోదర్‌గౌడ్, మధుకర్, లింగయ్య పాల్గొన్నారు.

## శనగ పంటలో సస్యరక్షణ చర్యలు

**మర్కుక్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** శనగ పంటలో ఎండ తెగులును సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం శనగ పంటలను నాగేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తెగులు సోకిన మొక్కలు తొలి దశలో త్వరగా చనిపోతాయని, కొంచెం పెరిగిన మొక్కల్లో ఆకులు వాడిపోయి ఆలస్యంగా చనిపోతాయని అన్నారు. పంట మార్పిడి, విత్తనశుద్ధి చేయాలని, ఎండ తెగులు నివారణకు 2.5 గ్రాముల కార్బండిజం లేదా 1.5 గ్రాముల టెబుకోనాజోల్ కిలో విత్తనానికి కలిపి విత్తుకోవాలని సూచించారు. విత్తనానికి ట్రైకోడార్మావిరిడి పొడి మందును 8 నుండి 10 గ్రాములు కలిపి విత్తుకోవడంతో శిలీంద్రం భూమిలో బాగా వ్యాప్తి చెంది తెగుళ్ళ భారి నుండి పంటను రక్షిస్తుందని రైతులకు వివరించారు.

**ఆయిల్‌ఫామ్ పంటలతో లాభాలు**

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాందాస్‌గౌడ్ కొత్తగా సాగు చేసిన ఆయిల్‌ఫామ్ తోటలను ఏఓ నాగేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. సాంప్రదాయ నూనె గింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని, మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతరం దిగుబడి పొందవచ్చని ఆయన తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణు, రైతులు శంకర్‌రెడ్డి, రాందాస్‌గౌడ్ ఉన్నారు.

## ఫామ్‌అయిల్ తోటలను సాగు చేయాలి : ఎడివో

**కొండపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రైతులు ఫామ్ అయిల్ తోటలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని గజ్వేల్ ఎడిఎ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం కొండపాక వంగ మల్లారెడ్డి 8 ఎకరాల్లో సాగు చేసిన ఫామ్ అయిల్ తోటను సందర్శించి మాట్లాడారు. ఫామ్ అయిల్ తోటల్లో అంతర పంటలను సైతం వేసుకోవచ్చని తెలిపారు. అయిల్ ఫామ్ కోసం ప్రభుత్వం నుండి డ్రిప్పుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బిసిలకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సీడితో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 15 నెలల కలిగిన మొక్కలు జిల్లాలోని చిన్నకోదూరు, ములుగు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు ఫామ్ అయిల్ తోటలను సాగు చేయాలని సూచించారు.

## దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని తీర్మానం చేస్తున్న ప్రజాప్రతినిధులు

**దుబ్బాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మాణం చేశారు. అనంతరం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. సమావేశంలో జడ్పీటిసి కడతల రవీందర్ రెడ్డి, నియోజకవర్గ అత్మకమిటీ చైర్మన్ నమిలే భాస్కరాచారి, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, ఎంపిడిఓ, తహశీల్దార్, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎపిఎం

**చిన్నకోదూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న కోదూరు, మాచాపూర్, విఠలాపూర్, రంగాయపల్లి, గాంగాపూర్, రామంచ గ్రామాల్లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిఎ మహిపాల్ మంగళవారం సందర్శించారు. కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. తుఫాన్ కారణంగా రైతులు ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలన్నారు. మండలంలోని 14 ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా 329783 బస్తాల ధాన్యం 3139 మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల బాబు, సీసీ బాలరాజు, ఎవిఈఎఫ్ మెంటర్ బానోతు లాలు, విఏ లింగవ్వ, జ్యోతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



నృత ప్రదర్శన కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## 16న అంబేద్కర్ జీవిత చరిత్రపై నృత నాటక ప్రదర్శన

**చిన్నకోదూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మంత్రి తన్నీరు హరీష్‌రావు అధ్వర్యంలో సంగం శరణవ గచ్చామి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర పదర్శన ఈనెల 16న చిన్నకోదూరు మండల కేంద్రంలో నృత్య నాటక అకాడమీ ప్రదర్శించినున్నారు. చిన్నకోదూరు బస్టాండ్ సమీపంలో ఈనెల 16న సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో మంగళవారం నృత ప్రదర్శన స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, డిసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు పరిశీలించారు. అంబేద్కర్ అందరి వారని అంబేద్కర్ జీవిత చరిత కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నముండ్ల శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు కట్కూరి పరుశరాములు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం



టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చిన్నకోదూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** నూతనంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకమైన గాలి అనిల్‌కుమార్‌ను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండ గుర్తింపు లభిస్తుందని గాలి అనిల్‌కుమార్ తెలిపినట్లు నాగరాజు వివరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసం మహేందర్, ఉడత జయంత్, గోనెపల్లి రాజు, ఉడుత ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. 13వ విడతలో భాగంగా ప్రతి గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనుల వివరాలను పరిశీలించడం జరిగిందని, ఈ అంశాలను ప్రజావేదికలో వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## మానవత దృక్పథంతో చూడడం లేదు : చక్రధర్‌గౌడ్

**నంగునూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలను ఓటు బ్యాంకుగానే చూసు్తన్నారు తప్ప మానవత దృక్పథంతో చూడడం లేదని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ అవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలో ఈనెల 3న తాడిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల బారిన పడిన గోపగోని శ్రీనివాస్ కుటుంబాన్ని మంగళవారం అయన పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. లక్ష చెక్కును అర్థిక సహాయంగా అందించి మాట్లాడారు. శ్రీనివాస్ తాడిచెట్టుపై పడి గాయాలకు గురైన స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. తన నియోజకవర్గంలో ఇబ్బంది పడుతున్న బాధితులను మంత్రి హరీష్‌రావు పట్టించుకోవాలన్నారు. తాడిచెట్టుపై పడి శ్రీనివాస్ గాయాలకు గురికావడం తనను కలిచి వేసిందని వెంటనే బాధిత కుటుంబాన్ని అదుకోవాలన్న మానవత దృక్పథంతో అర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

## నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**వెల్దుర్తి, డిసెంబర్13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాయపల్లి నుండి బండపోచాన్‌పల్లి, ఏదులపల్లి తండా వరకు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఎస్టీ నిధుల నుండి 1 కోటి 96 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కౌడిపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో బండపోచాన్‌పల్లి సర్పంచి నరేందర్‌రెడ్డి, ఏదుపల్లి సర్పంచి భూమయ్య, వెల్దుర్తి మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రారెడ్డి, రాజు తదితరులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని వారు అన్నారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**కొమురవెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మండలపరిధిలోని ఐనా పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పబ్బోజు భీష్మాచారి ప్రమాదవశాత్తు చనిపోయాడు. దీంతో మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నల లక్ష్మయ్య చేతులమీదుగా మంగళవారం మృతుడి భార్య పబ్బోజు మహేశ్వరికి కాంగ్రెస్‌పార్టీ నూతనంగా ప్రవేశపెట్టిన బీమా చెక్కు రూ.2 లక్షలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో హైదారాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వకలాభరణం నరసయ్యపంతులు, బుడిగే గురువయ్య గౌడ్, నాగమల్ల శ్రీనివాస్, మల్లం బాలయ్య, దండు నర్సింహులు, పబ్బోజు చంద్రమౌళి, దేవరాయ లింగం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తొగుట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పేద కుటుంబానికిచెందిన యాదగిరి తీవ్ర అనారోగ్యంతో ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న యువసేన యూత్ సభ్యులు మంగళవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల అర్థిక సహాయం అందించారు. పేదలను అదుకోవడమే యూత్ లక్ష్యమని యూత్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో యువసేన యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న సత్యనారాయణరావు

**హుస్నాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఈనెల 15వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం సన్నాహక సమావేశాన్ని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసెంబ్లీ కన్వీనర్ గుర్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ ఈ యాత్రకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేసేలా కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి,నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి,జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,సెన్సార్ బోర్డు డైరెక్టర్ లక్కిరెడ్డి తిరుమల,నాయకులు వేణుగోపాల్‌రావు,మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా జరుగుతున్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులు

**అక్కన్నపేట, డిసెంబరు 13,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో గౌరవెల్లి ప్రాజెక్టు మిగులు పనులు పోలీసు బలగాల మధ్య శరవేగంగా జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు గౌరవెల్లి నుండి కుందన్‌వానిపల్లి రహదారి మూసివేత పనులు ముమ్మరంగా జరుగుతుండగా ఇక రామవరం రహదారిని మూసివేస్తే ప్రాజెక్టు పనులై గోదావరి జలాలు చేరనున్నాయి.అయితే కొంత మంది నిర్వాసితులు తమకు పూర్తి పరిహారం అందిన తర్వాతనే రామవరం రహదారికట్టను మూసివేయాలని అధికారులను వేడుకుంటున్నారు.2015 వరకు కట్ ఆఫ్ తీసుకుని మేజరైన 500 మందికి ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆరులక్షలు చెక్కులను నిర్వాసిత యువతి,యువకులకు హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో అందిస్తుండగా ఇప్పటి వరకు జారీ అయిన 141 చెక్కులకు 120 చెక్కులను మేజర్లకు అందించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మేజర్లందరికి ఆర్అండ్ఆర్‌తోపాటు నిర్వాసితులందరికి విడతలవారిగా కాకుండా ఒకేసారి పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిర్వాసిత రైతులు కోరుతున్నారు.



జరుగుతున్న ప్రాజెక్టు పనుల దృశ్యం

# ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

**మెదక్ అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయమని, 2030నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని హెచ్ఐవీ ఎయిడ్స్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కమిటీ రిసోర్స్ పర్సన్ టి.ఎన్. స్వామి అన్నారు. మంగళవారం నెహ్రూ యువ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో మెదక్‌లోని స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ కంట్రోల్ కమిటీ రిసోర్స్ పర్సన్ స్వామి మాట్లాడుతూ ఎయిడ్స్‌కు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం,నివారించడం, పరిష్కరించడంలో ఎయిడ్స్ విద్య ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడిందన్నారు. ఎయిడ్స్ విద్యను వ్యాప్తి చేయడానికి ముఖ్యమైన కారణం కళంకం, వివక్షను తగ్గించడమని అన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ ఉన్న వారు తమనుతాము ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవాలన్నారు. తమ తమ గ్రామాల్లో ఎయిడ్స్‌పై




మాట్లాడుతున్న స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కమిటీ రిసోర్స్ పర్సన్ స్వామి

అవగాహన కల్పించాలని, గ్రామీణ యువత వీటిపైన అవగాహన, నివారణ, నిర్మూలన విషయాలు తెలుసుకోవాలని, ఈ మహమ్మారిని తరిమికొట్టడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా అధికారి రంజిత్‌రెడ్డి, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ అధికారి డాక్టర్ నవీన్, ఐసీటీసీ కౌన్సిలర్లు గోపి, రాజేశ్వర్, డిగ్రీ కళాశాల అంజయన్న, జి. రాజు, యువజన శాఖ కార్యాలయ సిబ్బంది, యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు భూషన్, యువజన సంగ ప్రతినిధులు బాయికాడి లక్ష్మణ్, వాలంటీర్లు రవి, అజయ్, సాయి, కరుణాకర్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మంజులరెడ్డి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** పట్టణంలోని గణేష్‌నగర్‌లో పేద కుటుంబానికి చెందిన మూర్తుజసఖి నాలుగో కూతురు పర్వీన్ వివా హం చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి మంగళవారం ఆమె వివాహా నికి రూ 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి కూతురు వివాహానికి ఆర్థిక సహా యం అందించిన మంజులరెడ్డికి వారి కుటుంబ సభ్యులు,కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ వల్లపురాజు, మహేందర్, విశ్వతేజ, మంజులక్క యువసేన సభ్యులు ఎగురి రవిందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అశోక్, కవ్వ శ్రవణ్‌రెడ్డి, వంశీ, శ్రీకాంత్, సిద్దురెడ్డి ఉన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that My Client Viz., Yasmin Junaid, W/o Mohammed Junaid Ali, R/o H.No.1-8-311/1, Patigadda, Begument, Hyderabad - 500016., is the absolute owner and possessor of property bearing Shop No. 109, 1st Floor, S.K.Sana Square Building Complex, MCH No. 4-3-540, 4-3-161 and 4-3-539, Hanuman Tekdi, Hyderabad. The said property was purchased by virtue of Regd. Sale Deed Doc. No. 222 of 2022, having being Registered before RO Joint Sub Register, Hyderabad, Telangana.

That My Client on **09/12/2022** at about 02.30 pm while she along with her husband returning from the advocate office at Siddipet to her house at Begumpet by carrying the Original Link Sale deeds of above mentioned property Vide Sale Deed Doc. No. 605 of 2007, Dated **28/02/2007** having being Registered before R.O Hyderabad and her Aadhar Card have lost/misplaced the said Original Document at Kuknoorpally police limits. My Client and her Husband made all efforts to trace out the said Document, but the said original Document is not traceable.

The General public hereby informed that if any person found the said original Document i.e., Regd Sale Deed Doc. No. 605 of 2007, Dated **28/02/2007** having being Registered before R.O Hyderabad . Kindly handover the same to My Client on his above mentioned address.

**Sd/-N. PRABHAT**
ADVOCATE
O/o Flat No.203, 2nd Floor, Door No. 1-424 to 426, Sai Plaza, above Union Bank of India, Mettuguda, Secunderabad, Hyderabad. **Cell No. 9885041402**



వికలాంగుడికి కృత్రిమ కాలుకై ఆర్థిక సహాయం అందజేస్తున్న కలెక్టర్

## వికలాంగుడికి ఆర్థిక సహాయం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన ఎం.కుమార్‌కు కృత్రిమ కాలు ఏర్పాటుకు వాసవీ మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ రూ. 51 వేల చెక్కును జిల్లా కలెక్టర్ శరత్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధానకార్యదర్శి పుల్లూరి ప్రకాశ్, కోశాధికారి తోపాజి హరీష్, కార్యనిర్వహణ కార్యదర్శి కట్కం విజయ్, ఉపాధ్యక్షులు మేడం రాధాకిషన్, సభ్యులు కొంపల్లి విజయ్‌కుమార్, కొత్త రవీందర్, జూలకంటి బుచ్చిలింగం, గాదే శివుడు, సరాపు బూకుమార్, మల్లికార్జున్, గంగేరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజమే



అధికారులకు వీడ్కోలు పలుకుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఝరాసంగం, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పేదలకు సేవలందించిన డాక్టర్ మాజీద్, తహసీల్దార్ కార్యాలయంలో రైతులకు బాసటగా నిల్చిన తహసీల్దార్ తారా సింగ్‌లు బదిలీ కావడంతో మంగళవారం ప్రజాప్రతినిధులు, నాయకులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. బదిలీ అయిన అధికారులను శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. ప్రజలకు అధికారులు అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియా డారు. కార్యక్రమంలో ఎంపిడి సుజాత, ఎంపిపి అధ్యక్షులు దేవదాసు, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, ఝరాసంగం సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్,టిటిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఆయా దేహపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్న రాజేందర్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటి డిసెంబరు 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కమిటీలలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని 12వ వార్డు కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన టిపిసిసిలో యువతకు తగినంత ప్రాధాన్యం లభించలేదని అన్నారు. డిసిసిలలోనైన యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇస్తే, వారు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని అన్నారు. తమ కుటుంబం గత నలపై సంవత్సరాల నుండి కాంగ్రెస్‌పార్టీలోనే ఉందని ఆయన గుర్తు చేశారు. పార్టీ అధ్యక్షునిపై తమకు పూర్తి నమ్మకం ఉందని, యువతకు తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నామని పొన్న రాజేందర్‌రెడ్డి అన్నారు.పార్టీ మారే ఆలోచన తనకులేదని స్పష్టంచేశారు.నూతన కమిటీలలో ఎంపికైనవారందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



పంచాయితీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపీఓ సురేష్

**న్యాల్‌కల్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పంచాయతీ అధికారి సురేష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిఓ సురేష్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తడిపొడి చెత్తను నిత్యం సేకరించేలా చూడాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కార్యదర్శులు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధనకు...

## అఖిలపక్షం నేతల వినూత్న నిరసన

**రామాయంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధనకోసం చేస్తున్న మలి విడత ఉద్యమంలో బాగంగా అఖిలపక్షం నేతలు మంగళవారం నాడు విన్నూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిదులను కలిసి, పువ్వులను అందించి, రెవెన్యూ డివిజన్ సాధనకు మద్దతివ్వాలని కోరారు. అఖిలపక్షం నేతలంతా కలిసి ఉదయాన్నే మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్‌లను కలిసి రెవెన్యూ డివిజన్ సాధనకు కలిసిరావాలని కోరారు. డివిజన్ ఏర్పాటు విషయమై స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మరియు ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావులకు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఆవశ్యకత గురించి వివరించి, వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రకటించేలా కృషి చేయాలని కోరారు. అందుకు ప్రజాప్రతినిదులంతా కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా డివిజన్ ఏర్పడితే పట్టణం కూడా అభివృద్ది చెందుతుందని స్థానికులుగా అందుకు మేము ఎల్లవేళలా సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు పువ్వులిచ్చి మద్దతుకోరుతున్న అఖిలపక్షం నేతలు

# బిహెచ్‌ఈఎల్ డిపోను తరలిస్తే ఊరుకోం

### బిజెపి మహిళా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరిఅంజిరెడ్డి



బిజెపి భెల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గోదావరిఅంజిరెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రామచంద్రాపురంలోని బిహెచ్‌ఈఎల్, టిఎస్‌ఆర్టిసి డిపోను తరలించేఆలోచన మానుకోవాలని, తరలిస్తే ఊరుకునేది లేదని బిజెపి మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి సి.గోదావరిఅంజిరెడ్డి హెచ్చరించారు. డిపోను తరలించవద్దని మంగళవారం డిపో వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిఅంజిరెడ్డి మాట్లాడుతూ బిహెచ్‌ఈఎల్ పరిశ్రమ సహకారంతో 1988 అక్టోబర్‌లో రామచంద్రాపురంలో భెల్ ఆర్టీసీ డిపో ప్రారంభించారని, ఇందుకు బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ యాజమాన్యం 8 ఎకరాల భూమి కేటాయించిందని తెలిపారు. ఈ స్థలంలో మూడు ఎకరాలలో ఆర్టీసీ యాజమాన్యం గ్యారేజ, ఎర్నింగ్ విభాగాలనను నిర్మించిందని, మిగిలిన 5 ఎకరాలలో నేటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. జంటనగరాల లోని అన్ని డిపోలకంటే భెల్ డిపోనే అన్ని పారా మీటర్ల లోను అగ్రభాగాన ఉన్నట్టు చెప్పారు. ఈ డిపో నుండి ప్రతి రోజు వంద షెడ్యూల్స్ 45 వేల కిలో మీటర్ల పరిధిలో రవాణ సేవలు అందిస్తోందని, ఇందులో 30 దూర ప్రాంతపు సర్వీసులైతే, 70 సిటీ, మఫిసిల్ సర్వీసులున్నాయని తెలిపారు. డిపోల 750 మంది కార్మికులు పనిచేస్తున్నట్టు చెప్పారు. ఈ డిపో ప్రతి రోజు 16 లక్షల రూపాయల రెవెన్యూను ఆర్టీసీకి అందిస్తుందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం పారిశ్రామి ప్రాంతం కావడంతో భెల్ పరిశ్రమతో పాటు ఇస్నాపూర్, పాశమైలారంలలో ఒదల కొద్ది చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఉన్నాయని అన్నారు. దీంతో పాటు ఈ ప్రాంతంలో సుమారు 25 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నట్టు తెలిపారు. 30 గ్రామాల ప్రజలకు వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార అవసరాలకు పటాన్ చెరు అతిపెద్ద ట్రాన్స్‌పోర్టు కారిడార్‌గా ఉందని, గత 34 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల రవాణ అవసరాలను భెల్ డిపోనే నెరవేర్చుతుందన్నారు. ఈ డిపోను రంగారెడ్డి రీజియన్‌లో కలిపి, ఇక్కడ నుండి ఆపరేట్ చేస్తున్న ఆర్డినరీ, మఫిసిల్ సర్వీసులను ఇతర డిపోలకు బదిలీ చేసు అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక చర్యలతో ఈ ప్రాంత ప్రజల రవాణా ప్రయోజనాలకు తీవ్రమైన అవరోధం ఏర్పడుతుందని ఆమె ఆవేధనవ్యక్తం చేశారు. డిపోను తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని గోదావరిఅంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు అంజిరెడ్డి, గిద్దరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధురి, జిల్లాకార్యదర్శి బైండ్ల కుమార్, గుమ్మడిదల మండల అధ్యక్షుడు యాదగిరి, జిన్నారం మండల అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, భారతీనగర్ డివిజన్ అధ్యక్షులు మన్నె శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు శిరీష, డివిజన్ మాజీ అధ్యక్షుడు నందారెడ్డి, అమీన్‌పూర్ మండల అధ్యక్షులు ఆగారెడ్డి, బిజె వైఎం నాయకులు ప్రవీణ్‌యాదవ్, బిజెపి నాయ కులు మల్లేష్, లక్ష్మణ్, కటిక శ్రీను, లక్ష్మణ్ గౌడ్, బసమ్మ, మధు, బలరాం, ఊరెళ్ల మహేష్, వంశీ శ్రీధర్, పెంటారెడ్డి, నారాయణ, రాజు, భూపాల్ రెడ్డి, రమేష్, గుప్తా, వెంకటేష్, వీరారెడ్డి, వెంకటరెడ్డి, కానుకుంట ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, పటాన్‌చెరు మండల ప్రధాన కార్యదర్శి వీరేశం, రామ్‌రెడ్డి, సాయినగర్ కాలనీవాసులు మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత

**శివ్వంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ముద్దగళ్ల రవీందర్ దంపతులు మండల పరిధిలోని దొంతి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆధీనంలో ఉన్న గోశాలకు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసం విరాళంగా అందజేసి భక్తిభవాన్ని చాటుకున్నారు. ఈ పుణ్య దంపతులు ప్రతి సంవత్సరం గోశాలకు వచ్చి పశుగ్రాసం అందజేస్తుంటారు. వారి మనోభవానికి, మంచితనానికి గోమాతలు వారిని, వారి కుటుంబాలను ఆశీర్వదించాలని పలువురు అంటున్నారు. ఈ పణ్య దపంతులను గోశాల ట్రస్టు నిర్వాహకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్త ప్రత్యేకంగా అభినందించారు. గోశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సాగు కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని వదులుకోం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలో స్వర్గీయ మాజీప్రధాని ఇందిరాగాంధీ హయాంలో సర్వే నంబరు 617లో 45 మందికి ఒక ఎకరం చొప్పున అప్పటీ ప్రభుత్వం భూమిని కేటాయించి పట్టాలు ఇచ్చింది. అనాటి నుంచి నేటీ వరకు పట్టాలు పొందిన దళితులు భూమిని సాగు చేసుకొని జీవిస్తున్నారు. ఇట్టి భూమిని ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవడానికి మంగళవారం సుడా కార్యాలయానికి పిలిచి రైతుల నుంచి అభిప్రాయాన్ని సేకరించారు. ప్రభుత్వం తమకు సాగు చేసుకోవడానికి కేటాయించిన భూమిని తిరిగి ఇచ్చే ప్రసక్తి లేదని మొండికేశారు. ఎకరాకు రూ.20 లక్షలు ఇంటికో ఉద్యోగం ఇస్తేనే భూమిని వదులకుంటుమని అధికారులకు సూచించారు.

## రైతులు వన్ టైం సెటిల్‌మెంట్ చేసుకోవాలి




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ డివిజన్‌లో జాయింట్ మండల్ బ్యాంకర్ల సమావేశం మంగళవారం గడా కార్యాలయంలో నిర్వహించారు. లీడ్ బ్యాంకనమేనేజర్ సత్యజిత్‌అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వన్ టైం సెటిల్మెంట్ చేసుకునేవిధంగా చూడాలన్నారు. కెసిసి పాడి రైతుల, మత్స్యకారులకు రుణాలు, కార్పోరేషన్ రుణాలు, రుణ ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. గజ్వేల్ బ్లాక్‌లోని ఆరు మండలాలకు సంబంధించిన మొండి బకాయిదారులు సంబంధిత ఎంపిడిఓలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, ఎంపిపి అమరావతి, ఎంపిడిఓలు మశ్చేందర్, మేరీ, ప్రవీణ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మున్నె, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## మామిండ్ల నర్సమ్మ సేవలు మరువలేనివి

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** జెడ్‌పిటిసి బాలుయాదవ్ తల్లి మామిండ్ల నర్సమ్మ(52) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం జెడ్‌పిటిసి బాలుయాదవ్‌ను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నర్సమ్మ వర్గల్ సరస్వతీ ఆలయానికి వచ్చే భక్తులకు ఎనలేని సేవలు అందించారని, అందరికి చేదోడుగా ఉంటూ తనవంతు సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన వెంట ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



నర్సమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ క్షమాపణ చెప్పాలి

### -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలో పార్లమెంట్ సాక్షిగా రేవంత్‌రెడ్డి హిందీలో ప్రశ్నించిన విధానాన్ని ఉద్దేశించి, మీరు హిందీ భాష సరైన రీతిలో మాట్లాడలేరని వ్యంగ్యంగా మాట్లాడటం చాలా బాధాకరం అన్నారు. సాటి తెలుగు రాష్ట్ర ఎంపీని గౌరవించాల్సింది పోయి ఇలా అవమానకరంగా మాట్లాడటం సరైన విధానం కాదన్నారు. కావున తక్షణమే రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## చిన్నారులకు ప్లేట్ల పంపిణీ

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు జగదేవ్‌పూర్ లయన్స్ క్లబ్ మిత్ర సభ్యులు బుద్ధ చిన్న సత్యం తమ పెళ్ళిరోజు సందర్భంగా ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా లయన్స్ క్లబ్ మిత్ర 320డి సేవలు కొనసాగుతున్నాయని, అనేక గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టామని, మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జగదేవ్‌పూర్ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు అమర రాము, జిల్లా కిరణ్, వార్డు సభ్యులు బాల్‌నర్సయ్య, గణేష్, నాయకులు కందుల బాలరాజు, హరిప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిడి మందుల కిట్‌ల అందజేత

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు మంగళవారం ఆరోగ్య శాఖ అందిస్తున్న ఎన్‌సిడి మందులకిట్‌లను సర్పంచ్ ఆలేటి మమత ఇంద్రసేనారెడ్డి ఏఎన్ఎం మంజులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వం తరపున వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడే వారికి ఉచితంగా ఎన్‌సిడి మందుల కిట్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ చొరవతో పేదలకు అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మురికి కూపంగా తారకరామానగర్
## పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

**కొండపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** దుర్గంధభరితమైన వాసనతో భరించలేకపోతున్నమని తారకరామా నగర్ కాలనీ వాసులు మంగళవారం అవేదన వ్యక్తం చేశారు. కుకునూరుపల్లి మధిర తారకరామా నగర్‌లో మురికి కాలువలు నిండి నీరు ఇండ్లలోకి వస్తుందని వారు వాపోతున్నారు. నాలుగు యేండ్లక్రితం మురికి కాల్వలు నిర్మించగా గత యేడాది నుండి మురికి కాల్వలు తీయకపోవడం వలన అక్కడ దుర్గంధభరితంగా మారిపోయిందని తెలిపారు. కాలనీలో 25 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. గ్రామస్తుల సౌకర్యర్థం మూడు ఇంకుడు గుంతలు తీసి వాటిని అందుబాటులోకి తెచ్చారు. గత యేడాది కాలంగా మురికి కాలువలు తీయకపోవడంతో ఇంకుడు గుంతలు సైతం నిండిపోయి మురికి నీరు ఇండ్లలోకి వస్తుందని తెలిపారు. సర్పంచ్ పొల్కంపల్లి జయంతినరేందర్ కానీ పారిశుధ్య కార్మికులు గత యేడాది నుండి ఇప్పటివరకు రాలేదని వివరించారు. ఎన్నికలప్పుడే నాయకులకు తాము గుర్తుకు వస్తామని వాపోతున్నారు. చిన్నకిష్టాపూర్ నుండి కాలనీకి విద్యుత్ సరఫరా అవుతుందని కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలువడం లేదన్నారు. కరెంటులేక పోవడంతో పాములు, తెళ్ళ భయంతో ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఎక్కువ కెపాసిటీ కలిగిన మరో ట్రాన్స్‌పార్మను ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైన అధికారులు పట్టించుకోని తామ ఇండ్లకు విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడలని, మురికి కాలువలు శుభ్రం చేసి రోగాల బారిన పడకుండా తమను కాపాడాలని కాలనీ వాసులకు వేడుకుంటున్నారు. గ్రామ బయట ములపలుపు వద్ద సిసి రోడ్డు పగిలిపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.



మురికి కాలువలో చెత్త చెదారం పేరుకుపోయిన దృశ్యం

# మన ఊరు-మన బడిని విజయవంతం చేయండి

### ఎంపిపి అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ




మాట్లాడుతున్న హరికృష్ణ

**శివ్వంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బుచ్చానాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన పాఠశాల్లో జరుగుతున్న పనుల వివరాలను అధికారులు, ప్రజాప్రతినిధులను ఎంపీపీ హరికృష్ణ అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చక్కటి బోధన అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కళలు సాకారం చేసే విధంగా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. మండల విద్యాధికారి బుచ్చానాయక్ మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. 8 నెలల నుండి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీ చైర్మన్లు పూర్తి సహకారం అందిస్తే తప్పకుండా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. మండలంలోని 5 పాఠశాలల్లో డిసెంబర్ 31 వరకు పనులు పూర్తవుతాయని, మిగతా పాఠశాలల్లో ఫిబ్రవరి నెలాఖరు వరకకు పూర్తి కావడానికి అందరినీ కలుపుకొని సమ్వయంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీడీవో కాసం నవీన్ కుమార్, ఇరిగేషన్ డీఈ, పంచాయితీ రాజ్ ఏఈ భాస్కర్, ఇరిగేషన్ ఏఈ సునిత, సర్పంచులు పి. శ్రీనివాస్‌గౌడ్, దుర్గేష్, పెద్దపులి రవి, అనూష అశోక్‌గౌడ్, బొగ్గుల సాలమ్మ, ఎంపీటీసీ సభ్యులు దశరథ తదితరులు పాల్గొన్నారు.



చిన్న హైద్రాబాద్‌లో పంటలను పరిశీలిస్తున్న ఎడిఏ బిక్షపతి

## పంటలను పరిశీలించిన ఎడిఏ బిక్షపతి

**జహీరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను ఎడిఏ బిక్షపతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఏ బిక్షపతి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు సాగు చేస్తున్న యాసంగి పంటలను విధిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పిఎం కిసాన్ ఈ-కేవైసిని రైతులు విధిగా నమోదు చేసుకోవాలన్నారు. ఆలుగడ్డ పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్దతులపై వివరించారు. మండలంలోని హోతి(బి) గ్రామంలోని రైతు వేదికలో గూడుల్ మీట్ ద్వార డివిజన్ పరిధిలోని ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఆయా గ్రామాల రైతు విస్తరణ అధికారులతో చర్చించి పలు సూచనలు అందచేశారు. ఈకేవైసి అప్ డేషన్, పంట సాగు వివరాలు నమోదు తదితర విషయాలపై వివరించారు. మండల వ్యవసాయ అధికారులు ఆయా మండలాల్లోని క్లస్టర్‌ను సందర్శించి రోజు వారి నివేదికను అందించాలని ఏఓలకు సూచించారు. కార్యక్రమంలో ఏఇఓ ప్రదీప్‌కుమార్, రమేశ్, ఆత్మ బిటిఎం శ్రీచరణ్, రైతులు నర్సింలు, మల్లన్న, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంప్రదాయాల పట్ల అవగాహన ఉండాలి

**సదాశివపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** పట్టణంలో గల శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫెస్ట్2022 కల్చరల్ డేను వైభవంగా నిర్వహించారు. భారతదేశంలోని తెలంగాణ ప్రాంతంలో నిర్వహించేటువంటి పండగలను కళ్ళకు కట్టికట్టుగా విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు, పాటలు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన ఉండాలన్నారు. కళాశాలలో నిర్వహించినటువంటి పోటీలకు సంబంధించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉన్నతమైనటువంటి శిఖరాలకు అధిరోహించాలని విద్యార్థులకు మార్గనిదర్శనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ ప్రాంతంలో గల బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి వివిధ రకాల పండగలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, కళాశాల అధ్యాపకులు ప్రవీణ్, నర్సిములు, సంగమేష్, అరవింద్, మహేష్, సతీష్, ప్రవళిక, సౌజన్య, సోమశంకర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

**గుమ్మడిదల, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, మృతి చెందడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ స్పందించి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సద్ది విజయభాస్కర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గ్యారల మల్లేష్, స్థానిక వార్డు సభ్యులు వినోద్ కుమార్ గౌడ్, చాకలి వినోద్, నాయకులు బిక్షపతిరెడ్డి, మల్లన్నగారి శ్రీనివాస్, ఘటాటి రమేష్, అప్ప సాయి ప్రభాకర్‌రెడ్డి తదితర పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**కొల్చారం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్‌లు హాజరై 39 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రోడ్డు వెడల్పులో భూములు కల్పోయిన 47 మంది రైతులకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఒక వరం లాంటివని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, సర్పంచి కరెంటు ఉమాదేవి రాజాగౌడ్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల సంతోష్, మెదక్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు సావిత్రిరెడ్డి పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాల విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న దళితసంఘాల నాయకులు

**రామాయంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలను మంగళవారం నాడు స్థానిక మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన కులాల ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభివృద్ధి కోసం రాజ్యాంగ పరిరక్షణ చట్టంతో, పరిరక్షణ కల్పించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో నవంబర్ 26 రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. అందులో బాగంగానే జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దుబాషి సంజీవ్, ఎమ్మార్పీఎస్ నాయకుటు పాతూరి రాజు, తుడుం పెంటయ్య, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి

**మెదక్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘం సభ్యులకు అందించే రుణాలను పొంది సద్వినియోగం చేసుకోవాలని స్త్రీనిధి మేనేజర్ గంగారం సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేట పట్టణంలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణాలను పొందిన సంఘం సభ్యులు నూతన వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మొండి బకాయిలను రెండు నెలల్లో చెల్లించాలని మహిళా సంఘం సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం యశోద, శ్రీనిధి రిజినల్ అసిస్టెంట్ మేనేజర్లు, సురేష్, ఐలమ్మ వివిధ గ్రామాల సీసీలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో పర్యటించిన నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్

**గజ్వేల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ కుష్బూగుప్త, నల్లగొండ జిల్లా ఫారెస్ట్ అధికారి రాంబాబులు పరిశీలించారు. ఈ సందర్భంగా గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి వారికి స్వాగతం పలికి సింగాయిపల్లి అటవీ ప్రాంతాన్ని చూపించగా అక్కడి నుండి ఎడ్యుకేషన్‌హబ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సమీకృత భవనాలు, మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు.వారివెంట గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్ శీలసారం ప్రవీణ్, ఫారెస్ట్ అధికారి కిరణ్ ఉన్నారు.



నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఏఎంసి వైస్ చైర్మన్, కార్యదర్శి